News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :179 | ఖమ్మం | బుధవారం, ఆగస్టు 5, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# వైద్యానికి పెద్దపీట

## తెలంగాణలో అతిపెద్ద ప్రభుత్వ కేన్సర్ హాస్పిటల్

వరంగల్‌లో ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి

ఈ ఏడాది చివరికల్లా అందుబాటులోకి హాస్పిటల్

ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక కేన్సర్ వైద్య సేవలను అందించే విధంగా వరంగల్ రీజనల్ కేన్సర్ హాస్పిటల్‌ను అభివృద్ధి చేస్తామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఈ ఏడాది చివరికల్లా అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. ఈ మేరకు వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సెక్రటేరియట్‌లోని తన చాంబర్‌లో మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష చేశారు. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ వాణి,

వివరాలు 2లో..

## అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా?

డీసీపీ ఆనంద్‌బాబును ఎందుకు బదిలీ చేశారు?

రాహుల్‌పై విమర్శలు చేస్తే ఇలాగే వదిలేస్తారా

మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌పై కిషన్ రెడ్డి విమర్శలు



ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. మంగళవారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు

వివరాలు 2లో..

తెలంగాణలో వర్షాలు పడకుండా

# క్షుద్రపూజలు

హరీష్ రావుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు

హేశ్‌కుమార్ గౌడ్‌కు హరీశ్‌రావు లీగల్ నోటీసులు



బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని మహేశ్ గౌడ్ ఆరోపించారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని..

వివరాలు 2లో..

## నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

- 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం
- 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు
- కల్తీ మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు
- కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం
- ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్ -ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్

వివరాలు 2లో..





## తెలంగాణ వ్యాప్తంగా చురకుగా నైరుతి కదలికలు

ఎల్లో హెచ్చరిక జారీచేసిన వాతావరణశాఖ

పూర్తి స్థాయిలో నిండుకుండలా పోచారం ప్రాజెక్ట్

నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. వీటి ప్రభావంతో హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షం కురసే అవకాశముందని వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడ తేలికపాటి వర్షాలు

వివరాలు 2లో..

# జమ్మూకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్



పలుచోట్ల వరుణుడి బీభత్సం..

మెరుపు వరదల్లో 31 మంది మృతి

ఘటనలో భారీగా ఆస్తి, ప్రాణనష్టం

జమ్ముకశ్మీర్‌లో ప్రకృతి భీభత్సం సృష్టిస్తోంది. ఈ ఏడాది జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో ఏకంగా 35 క్లౌడ్‌బరస్ట్ సంఘటనలు చోటుచేసుకున్నాయి. క్లౌడ్‌బరస్ట్ కారణంగా సంభవించిన ఆకస్మిక వరదలు , కొండచరియలు విరిగిపడ్డ ఘటనల్లో సుమారు 31 మంది ప్రాణాలు కోల్పోయారు. కోట్ల రూపాయల విలువైన ఆస్తులు ధ్వంసమయ్యాయి. చల్లదనానికి పేరుగాంచిన జమ్ముకశ్మీర్‌పై వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మరోవైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, తరచూ చోటుచేసుకుంటున్న క్లౌడ్ బరస్ట్ ఘటనలు, మెరుపు వరదలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. జమ్ము డివిజన్: పూంచ్, రాజౌరి, కఠువా, దోడా, కిష్త్వార్ జిల్లాల్లో భారీ ప్రాణనష్టం సంభవించింది షోపియాన్, అనంతనాగ్, బందిపోర, కుప్వారా ప్రాంతాల్లో వరద తాకిడి తీవ్రంగా ఉంది. సోమవారం కురిసిన భారీ వర్షాలకు కుప్వారా, షోపియాన్ తదితర ప్రాంతాల్లో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. నివాస గృహాలు, దుకాణాలు, పాఠశాలలు, వంతెనలు, రోడ్లు, సాగునీటి

వివరాలు 2లో..

## డిజిటల్ మోసాలపై సుప్రీంకోర్టు సీరియస్

నివారణ చర్యలు చేపట్టాలని ఆర్‌బీఐకి ఆదేశం

దేశవ్యాప్తంగా పెరుగుతున్న డిజిటల్ మోసాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను మోసం చేసి కోట్ల రూపాయలు దోచుకుంటున్న నేపథ్యంలో, ఇటువంటి నేరాలను అరికట్టేందుకు పలు కీలక ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా సైబర్ మోసాల్లో విస్తృతంగా ఉపయోగిస్తున్న "మ్యూల్ బ్యాంకు

వివరాలు 2లో..





ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటికీ ఇంటర్నెట్' కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. ముందుగా తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు.

# ప్రతీ ఇంటికి ఇంటర్నెట్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

- డిజిటల్ మౌలిక సదుపాయాల బలోపేతానికి కృషి
- సెప్టెంబర్ 1 నుంచి ప్రభుత్వ ఆఫీసుల్లో ప్రారంభం
- టీ-ఫైబర్ నెట్‌వర్క్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి
- టీ-ఫైబర్ పనితీరుపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష
- ఇంటింటికి ఇంటర్నెట్ ఇచ్చేందుకు అడుగులు



రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసే దిశగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సచివాలయంలో టీ-ఫైబర్ పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సెప్టెంబర్ 1 నుంచి కేవలం టీ-ఫైబర్ నెట్‌వర్క్ ద్వారానే ఇంటర్నెట్ సేవలను వినియోగించేలా చర్యలు పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతి కార్యాలయానికి కనెక్టివిటీ కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రస్తుతం వినియోగిస్తున్న ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలకు సెప్టెంబర్ 1 తర్వాత ఎలాంటి బిల్లులు చెల్లించవద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నెట్‌వర్క్ వినియోగాన్ని పెంచి ఖర్చులను తగ్గించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు ఉపయోగిస్తున్న టీ-స్వాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ-ఫైబర్‌కు బదిలీ చేసే ప్రక్రియను వేగవంతం

వివరాలు 2లో..

# ఓట్లప్పుడు వచ్చారు ఓట్లు అడిగారు


వర్షాకాలం వచ్చింది మా ఇల్లు కూలుతుంది పట్టించుకోని పంచాయతీ పాలకవర్గం



సికె న్యూస్ కొల్చారం నర్సాపూర్ :మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామ ఎస్సీ కాలనీలో వర్షపు నీరు సమస్య వల్ల పూరి గుడిసెలు కూలిపోవడానికి వస్తున్న గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకున్న పాపాన పోలేదని మూడవ వార్డులో ఉన్న ముగ్గురి పోరిగుడిసెలో నీళ్లు రావడంతో ఎప్పుడు కుడుతుందోనని భయ భ్రాంతులకు గురవుతున్నారు ఇంత జరుగుతున్న పంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్యంతో మా ప్రాణాలు పోయే తట్టు ఉందని వారి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ పదేపదే చెప్తున్నా అకాల వర్షాలు ఉన్నాయి అధికారులు బి కేర్ ఫుల్ గా ఉండండి అని అధికారులకు చెప్పిన సర్పంచ్లు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ వర్షపు నీరు వల్ల మా సమస్య తీర్చాలని జిల్లా అధికారులను మండల అధికారులను కోరుకుంటున్నాము.

# రోడ్డు ప్రమాదంలో విజన్ ఆంధ్ర రిపోర్టర్ మంద సత్యానందం మృతి

- ప్రగడ సానుభూతులు తెలిపిన మధిర ప్రెస్ క్లబ్




మధిర మండలం బోనకల్లు బ్రిడ్జిపై రాత్రి రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో బోనకల్‌కు చెందిన విజన్ ఆంధ్ర రిపోర్టర్ మంద సత్యానందం అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాద ఘటన పాత్రికేయ వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మంద సత్యానందం మృతి పట్ల మధిర ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# తల్లి--బిడ్డల క్షేమమే ఐసీడీఎస్ లక్ష్యం.


- రామకృష్ణాపురం.సర్పంచ్ గాదె నాగలక్ష్మి.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణే ఐసీడీఎస్ ప్రధాన లక్ష్యము అని రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తప్పనిసరిగా పట్టించాలని, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని పేర్కొన్నారు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా చింతకాని మండలంలోని రామకృష్ణాపురం అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ గాదె నాగలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ. తల్లిపాలు తాగిన పిల్లల్లో రోగనిరోధక శక్తి అధికంగా ఉండటంతో పాటు శారీరక, మానసిక వికాసం మెరుగ్గా ఉంటుందని తెలిపారు. గర్భిణీలు గర్భం దాల్చినప్పటి నుంచే పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పోషకాహార లోపం వల్ల రక్తహీనతతో పాటు ప్రసవ సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని వివరించారు.స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ర్యాలీలు, గృహ సందర్శనలు, సమావేశాల ద్వారా తల్లులు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను వివరించారు.కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గాదే రామారావు , గ్రామ సెక్రటరీ మురళి జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ హెచ్ఎం. మాధవి. ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శకుంతల. అంగన్వాడీ టీచర్ చంద్రకాని అనిత, ఆశ కార్యకర్తలు, అంగనవాడి ఆయా సావిత్రి, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# విధి దీపాలకు అలుముకున్న చెట్లు,



ఆగస్టు 04 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల్ పొలంపల్లి గ్రామంలో విచ్చల విడిగా కరెంటు వీధి దీపాల స్తంభాల కింద చెట్లు ఉండడంతో గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు, కరెంట్ తీగల మధ్యలో చెట్లు ఉండడంతో వర్షకాలం కారణంగా ఈదురు గాలులు వచ్చినప్పుడు వీధి దీపాల కింద చెట్లు ఉండడంతో కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు, కరెంటు స్తంభాల వద్ద చెట్లు గుంపుగా ఉన్నచోట కూడా విష సర్పాలు ఉండొచ్చని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు, ఇప్పటికైనా దయ తలచి గ్రామంలో ఎక్కడైనా వీధి దీపాల కింద చెట్లు ఉంటే కరెంటు తీగలకు అల్లుకొని ఉన్న చోట్ల త్వరగా వాటిని నిర్మూలం చేసే చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని కోరడం జరిగింది,

# జూరాల ప్రాజెక్టు తో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు.వరద నీటిని సద్వినియోగం చేసుకోవాలి.....

గద్వాల సికె న్యూస్ ఆగస్టు 4: జోగులంబ గద్వాల జిల్లా జూరాల కుడి కాలువ ద్వారా ఆర్డీఎస్ లింక్ కెనాల్స్ కు నీటిని మళ్ళించాలి.వేసవిలో తాగునీటి కొరత లేకుండా ప్రణాళిక అవసరం.కాలువలు, ఇతర మరమ్మత్తుల పనులు వేసవిలోనే పూర్తి చేయాలి.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.జూరాల ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్

జూరాల ప్రాజెక్టు పరిధిలో చేపట్టిన జిల్లాలోని వివిధ ఎత్తిపోతల పథకాలతో ప్రస్తుతం వస్తున్న వరద నీటితో అన్ని రిజర్వాయర్లను నింపుకోవడంతో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీటిని అందించవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

మంగళవారం ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మ్యాపును, వివిధ రిజిస్టర్ లను పరిశీలించారు. కర్ణాటక ప్రాజెక్టుల నుంచి కొద్దిరోజులుగా కృష్ణా నదికి పెద్ద ఎత్తున వరద వస్తుండడంతో జూరాల ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం, గేట్ల ద్వారా దిగువకు వదులుతున్న, ఎత్తిపోతల పథకాలకు, సమాంతర కాలువలకు వినియోగిస్తున్న వరద నీటి, తదితర వివరాలను సంబంధిత ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ గేట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడి యంత్రాల పనితీరు, సిబ్బంది వివరాలను అడిగారు. పవర్ హౌస్ నుంచి ఉత్పత్తి అయ్యే జలవిద్యుత్ గురించి అధికారులు కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూరాల కుడి కాలువ లైనింగ్ మరమ్మత్తులు, ఇతర పనులను వేసవిలోనే పూర్తి చేయాలని చివరి ఆయకట్టుకు కూడా సాగునీరు అందాలంటే కాలువల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టుల నిర్వహణకు వచ్చే నిధులను ఎప్పటికప్పుడు సద్వినియోగం చేసుకుంటే ఎలాంటి సమస్య ఉండదన్నారు. జూరాల కుడికాలువ ద్వారా ఆర్డీఎస్ పరిధిలోని లింక్ కెనాల్సు కు నీటిని మళ్లించేందుకు ప్రయత్నించాలని, ఫలితంగా అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నప్పటికీ కాలువల పరిధిలోని రైతులు ప్రస్తుతం నీటిని విడుదల చేస్తుండడంతో వరి సాగు చేసే అవకాశం ఉందన్నారు. వరి పండించే రైతుల పంటలు చేతికొచ్చే వరకు కాలువల ద్వారా వరి సాగుకు నీటి లభ్యత గురించి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

గద్వాల నియోజకవర్గ పరిధిలోని గూడెం దొడ్డి, ర్యాలంపాడు, తదితర రిజర్వాయర్లను ప్రస్తుతం వస్తున్న వరద నీటితో పూర్తి స్థాయిలో నింపుకోవాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా ప్రణాళికతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. జూరాల గేట్లు తెరవడంతో సెలవు రోజుల్లో పెద్ద ఎత్తున పర్యాటకులు వస్తున్నందున వంతెనపై ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

సందర్శకులు ఘాట్ల వద్ద నీళ్లలోకి దిగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేయించేందుకు ఇటీవల జిల్లాలో పర్యటించిన రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించినందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేయాలని,





ఆర్ అండ్ ఆర్ కేంద్రాల్లో నివసిస్తున్న ప్రజలకు పూర్తిస్థాయిలో సదుపాయాలను కల్పించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు, డిఈ నాగేశ్వరరావు, తహసిల్దార్ నందిని, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి పోలీస్‌స్టేషన్‌పై కమిషనర్ ఆకస్మిక తనిఖీ



కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి..

నేరాల నియంత్రణలో రాజీ ఉండొద్దు: పోలీస్ కమిషనర్ సునీల్ దత్

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 04 2026: కారేపల్లి: పోలీసింగ్‌ను మరింత ప్రజలకు చేరువ చేస్తూ, నేరాల నియంత్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం కారేపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన ఆయన, స్టేషన్‌లోని రికార్డులు, నిర్వహణ, పోలీసు సిబ్బంది పనితీరు, దర్యాప్తు విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జనరల్ డైరీ రికార్డులు, పెండింగ్‌లో ఉన్న కేసులు, సీజ్ చేసిన వాహనాలు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించిన కమిషనర్.. డయల్-100 కాల్స్‌కు స్పందించే సమయంపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న కమిషనర్, ప్రతి కాలనీ, ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, పేకాట, అక్రమ కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని స్పష్టం చేశారు.

ప్రత్యేక డ్రైవ్‌లను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వాహనాల తనిఖీలను ముమ్మరం చేయాలని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సెక్టార్ పోలీసు అధికారులతో సమావేశమై శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని కూడా సందర్శించి రికార్డులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుపతి రెడ్డి, సీఐ సాగర్, ఎస్సై గోపి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నాటికి సీతారామాలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

ఆలయ ప్రాచీనతకు భంగం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.



సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 04, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో చేపడుతున్న పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి ఆలయంలో జరుగుతున్న పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఉత్తర ద్వార దర్శనం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ముక్కోటి ఏకాదశి నాటికి వాటిని తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బంది, యంత్రాలను వినియోగించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఆలయం చుట్టూ తూర్పు, దక్షిణ, పడమర వైపుల కొనసాగుతున్న పునర్నిర్మాణ పనులను పరిశీలిస్తూ, ఆలయ ప్రాచీనతకు ఎలాంటి భంగం కలగకుండా నిర్మాణాలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి అన్ని ప్రధాన పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

ఆలయం నుంచి గోదావరి ఘాట్ వరకు కాలినడకన పరిశీలించిన కలెక్టర్, రోడ్డు విస్తరణ, పాదచారుల మార్గాలు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వెలుగులు, భద్రత, సూచిక బోర్డులు, ట్రాఫిక్ నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలను పుష్కరాలకు ముందే పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు.

చిత్రకూట మండపంలో జరుగుతున్న తొలగింపు పనులను పరిశీలించిన ఆమె, పురాతన రాతి స్తంభాలు, శిల్ప సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా శాస్త్రీయ పద్ధతిలో పనులు నిర్వహించాలని ఆదేశించారు. రాతి స్తంభాలను గుర్తింపు సంఖ్యలతో నమోదు చేసి నిపుణుల పర్యవేక్షణలో భద్రపరుస్తున్నట్లు అధికారులు తెలిపారు.

అనంతరం స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్‌కు ఆలయ అధికారులు, అర్చకులు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు సమర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది మార్చిలో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు తెలిపారు.గోదావరి పుష్కరాల నాటికి అన్ని పనులు పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటోందని, పరిపాలనా, సాంకేతిక, ఆర్థిక అంశాలను సమన్వయం చేస్తూ పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం రోడ్లు-భవనాల శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఆర్‌అండ్‌బీ ఈఈ నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ అధికారులు, ఇంజినీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలి

- విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించరాదు
- పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై.నర్సింహులు



సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి ఆగస్టు 04:విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై.నర్సింహులు అన్నారు.మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు అంశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, గుడ్లు, రాగిజావా పంపిణీ, విద్యార్థుల హాజరు, చదువుల తీరు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించి సంబంధిత ఉపాధ్యాయులతో మాట్లాడారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై.నర్సింహులు మాట్లాడుతూ.....

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా, నాణ్యతతో అందించాలని, గుడ్లు, రాగిజావాను ప్రభుత్వం నిర్దేశించిన విధంగా విద్యార్థులకు అందజేయాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ఎం ద్యావరి నరేందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అన్నపూర్ణ, ఆయా పాఠశాలల,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో గొడవపడి

ఉరి వేసుకోని వ్యక్తి హత్మహత్య



ఆగస్టు 04 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన కొమ్ము మోహన్, వ (37), తండ్రి రామయ్య, వృత్తి వ్యవసాయం మద్యం మత్తులో తన భార్యతో గొడవపడి మనస్థాపనతో, వారి ఇంట్లో ఉన్న చీరతో ఉరి వేసుకుని మరణించారు, మృతునికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు, ఇట్టి విషయములో మృతుని భార్య కొమ్ము వసంత ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించనున్నారు,

## కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఏఐటీయూసీ

- జిల్లా ఏఐటీయూసీ మహాస భలను జయప్రదం చేయండి
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఏఐటీయూసీ మాత్రమేనని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చింతకాని మండల కేంద్రంలోని గంగవరపు విజయ్ కుమార్ భవన్లో నక్కన బోయిన కృష్ణ అధ్యక్షతన జరిగిన ఏఐటీయూసీ చింతకాని మండల 5వ మహాసభలో జమ్ముల మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కార్ నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికుల హక్కులు కాలరాస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలతో నడుస్తున్న ప్రభుత్వాలను ప్రశ్నించడానికి కార్మికులు ఏకమవ్వాలన్నారు. ఈ నెల 23, 24 వతేదీలలో సత్తుపల్లిలో జరిగే జిల్లా ఏఐటీయూసీ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. సత్తువల్లి లాంటి కేంద్రంలో ఏఐటీయూసీ మహాసభలు జరగుతున్నాయని, ఈ మహాసభలకు చింతకాని మండల వ్యాప్తంగా కార్మికులు హాజరై మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు మాట్లాడుతూ లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడాల్సిందేనన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లవల్ల కార్మిక వర్గం ఎనిమిది గంటల వని, కనీస వేతనాలు, సంఘ హక్కులు కోల్పోతున్నారన్నారు. శతాబ్ద కాలంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. సత్తువల్లిలో జరిగే జిల్లా మహాసభలలో చింతకాని మండలంలోని అన్ని కార్మిక వర్గాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఏఐటీయూసీ చింతకాని మండల కన్వీనర్ గా బండి పుల్లారావు, కోకన్వీనర్ గా గోగుల వెంకట్రావు తో పాటు మరో 5గురు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ సిపిఐ చింతకాని మండల కార్యదర్శి దూసరి గోపాల్ రావు ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బోళ్ళ భాను వర్కింగ్ ప్రెసిడెంట్ గోగుల వెంకన్న, నారపోగు సంపత్ కనకపుడి శంకర్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## చింతకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అల్పాహారం కార్యక్రమం ని ప్రారంభించిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అల్పాహార పథకం కింద చింతకాని జిల్లా పరిషత్ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ప్రారంభించారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ చేపట్టిన అల్పాహార పథకం ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి కిలారు మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉప సర్పంచ్ కోలా ఉమారాణి, వార్డు మెంబెర్స్ కిలారు బాబురావు, పొనుగోటి బాబు, వేముల ఆకాష్, రహీమ్ తుల్లా
కోలా నాగేశ్వరావు,నారపోగురామకృష్ణ సిబ్బంది, స్కూలు పిల్లలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు ఘనంగా

ప్రేమ అనురాగానికి నిదర్శనం,



**ఆగస్టు 04 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలం పోలంపల్లి మాజీ సర్పంచ్ కొండి మల్లేశం జన్మదినం వేడుకలు,
కొండి స్వామి అధ్యక్షతన వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, గ్రామంలో ఆదర్శం గ్రామంగా చూడాలని, లక్ష్యంతో పార్టీలకతీతంగా ప్రేమ అనుబంధాలు కలిసినట్టుగా గ్రామంలో పార్టీలకతీతంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు, వారిని శాలువతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ, జిల్లా నాయకులు కొండి స్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బుల్లి మల్లేశం, పులిమామిడి వెంకటేష్,కొండి సాదు, యువత, గరిగె గణేష్,ర్యాపాకుల ప్రశాంత్ గౌడ్, పులిమామిడి నరేందర్, పాల్గొన్నారు,

## కోమట్లగూడెం, గంగారం కొత్తగూడ, గూడూరు తీగలవేణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలు వైద్య సేవలు

### వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలి :: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్



**ఆగస్ట్.04 సికే న్యూస్ మండల (పతినిధి : దుర్గం మురళి** :వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ జిల్లాలోని మండల ప్రాథమిక వైద్యాధికారులతో గూగుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో గూడూరు, కోమట్ల గూడెం, కొత్తగూడ, తీగల వేణి, గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రత్యేకమైన సీజనల్ వ్యాదులలో భాగంగా విష జ్వరాలు, అతిసారం, పాము, తేలు కాటు మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రత్యేకంగా డెంగ్యూ ,మలేరియా జ్వరముల వార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించవలసిందిగా సూచిస్తూ, జాతీయ ఆరోగ్య కేంద్రాల పథకాలపై సమీక్షించి, లక్ష్యాలు సాధించాలని సూచించినారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఏఎన్ఎంలు, ఆశలు అంగనవాడి సిబ్బంది సమన్వయంతో తల్లి పాల ప్రాముఖ్యత లో కాన్పు కాగానే బిడ్డకు తల్లిపాలు( ముర్రిపాలు) పట్టించవలసిందిగా, ఈ పాలు మొదటి టీకా వలె వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని, జ్వరాల నియంత్రణలో భాగంగా ఇంటింటి సర్వే ద్వారా ఉండకుండా డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తూ గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో పరిసరాల పరిశుభ్రత, దోమల పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలపై అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయవలసిందిగా సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శివకుమార్, డిప్యూటీ డెమో రాజ్ కుమార్, స్వామి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## దోనకొండలో అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన

- ఓ యువకుడు వేధిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసిన మహిళలు
- దంతాలపల్లి ఎస్సై రవికుమార్ తీరుపై ఎస్పీకి ఫిర్యాదు
- ఫిర్యాదు స్వీకరించకుండా దుర్భాషలాడి అవమానించారన్న మహిళలు
- తమతో పాటు భర్తలను కూడా బెదిరించారని బాధితుల ఆరోపణ
- మానసిక ఒత్తిడితో అంగన్వాడీ టీచర్ అస్వస్థతకు గురై ఆసుపత్రికి తరలింపు
- జిల్లా ఎస్పీకి ఫిర్యాదు, తొర్రూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ
- ఎస్సై రవి కుమార్ పై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళల డిమాండ్




**సి కే న్యూస్: దంతాలపల్లి :** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దోనకొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు అంగన్‌వాడీ సిబ్బంది తమను ఓ యువకుడు వేధిస్తున్నాడని ఆరోపిస్తూ పోలీసులను ఆశ్రయించారు. అయితే, తమ ఫిర్యాదును స్వీకరించే విషయంలో దంతాలపల్లి ఎస్సై రవికుమార్ దుర్భాషలాడారని ఆరోపణలు చేశారు. బాధితుల కథనం ప్రకారం.. దోనకొండ గ్రామానికి చెందిన నరేష్ అనే యువకుడు గత కొంతకాలంగా అంగన్‌వాడీ కేంద్రం వద్దకు వచ్చి అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. బాత్రూమ్ వినియోగించే సమయంలో, దుస్తులు మార్చుకునే సందర్భాల్లో రహస్యంగా వీడియోలు చిత్రీకరించి, వాటి ఆధారంగా తమను మానసికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదని వాపోయారు. ఈ నేపథ్యంలో దంతాలపల్లి పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం నరేష్‌పై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై రవికుమార్ వెల్లడించినట్లు సమాచారం.

### ఎస్సైపై మహిళల ఆరోపణలు

ఫిర్యాదు స్వీకరించే సమయంలో ఎస్సై రవికుమార్ తమతో దుర్భాషలాడారని, అవమానకరంగా ప్రవర్తించారని అంగన్‌వాడీ సిబ్బంది ఆరోపించారు. తమతో పాటు తమ భర్తలను కూడా బెదిరించారని వారు పేర్కొన్నారు. ఈ ఘటనతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ఓ అంగన్‌వాడీ టీచర్ అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో పాటు తొర్రూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు బాధితులు వెల్లడించారు. ఎస్సై రవికుమార్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## బీరప్ప ఆలయ స్థల వివాదంపై రాజకీయాల్లోదు..!



- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- బీరప్ప దేవాలయ స్థల వివాదంపై ఎమ్మెల్యే
- వాస్తవాలు విచారించి ఆలయ స్థలం ఏర్పాటు కోసం కృషి
- సమయం ఇవ్వండి అన్ని తెలుసుకుని న్యాయం చేస్తా
- ఆలయాలు మన ఆత్మ గౌరవాలు..
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలుసుకున్న కురువ నాయకులు

**షాద్నగర్ నియోజకవర్గం సీకే న్యూస్ ప్రతినిధి ఆగస్టు 4 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని ఫరూక్నగర్ ప్రాంతానికి సమీపంలో వెలిసిన సీఎస్కే వెంచర్ బీరప్ప స్థల వివాదంపై రాజకీయాలతో వాస్తవాలు అన్ని పరిశీలించి అందరికి ఆమోదయోగ్యంగా ఉండేవిధంగా ఆలయాన్ని నిర్మించుకునేందుకు స్థల ఏర్పాటు జరుగుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. ఫరూక్ నగర్ ప్రాంతానికి చెందిన పలువురు కురువ కులస్తులు, ఇతర గ్రామ ప్రజలు మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలుసుకున్నారు. సీఎస్కే వెంచర్ లో పురాతన బీరప్ప దేవాలయం స్థల వివాదాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. సీఎస్కే యాజమాన్యం భూమి తీసుకున్న సమయంలో దానికి బదులుగా దేవాలయానికి భూమి ఇచ్చేందుకు ఒప్పుకున్నారని ఆ తర్వాత బీరప్ప దేవాలయం ఉన్న స్థలాన్ని ప్లాట్లుగా మార్చి గతంలోని విక్రయించారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కేవలం ఒక గుంట పొలం మాత్రమే అక్కడ ఉందని మిగతా స్థలం లేకపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు బీరప్ప, శ్రీశైలం శివ, నక్కలపల్లి మల్లేష్, మహేందర్, మాసి, శ్రీను, శివ, ఎల్లన్ తదితరులు వివరించారు. ప్రస్తుతం అక్కడ కొన్ని నిర్మాణాలను తొలగించడంతో వివాదం మొదలైందని ఎమ్మెల్యే దృష్టి తెచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారితో మాట్లాడుతూ.. ఆలయాలు ఆత్మగౌరవ్వాలని వాటికి భంగం ఎవరు కలిగించవద్దని తెలిపారు అయితే దాని గురించి పూర్తిస్థాయిలో తనకు అవగాహన లేదని వాస్త విషయాలను పూర్తిగా పరిశీలించి అక్కడ స్థలం ఉంటే తప్పకుండా అది వచ్చేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఇలాంటి సమయాల్లో రాజకీయాలు చేయవద్దని రాజకీయాలు చేస్తే తాను రానని వాస్తవాలు ఇలా ఉంటే అలా న్యాయం చేద్దామని వారికి అభయం ఇచ్చారు. కొంత సమయం తీసుకుని దానిపై పూర్తిగా విచారించి ఆలయ స్థలం కోసం పూర్తిస్థాయిలో ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారికి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ తదితరులు ఉన్నారు

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

### ప్రత్యేక పూజల్లో డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్

**సికె న్యూస్ కొల్చారం నర్సాపూర్** మెదక్ జిల్లాకౌడిపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి సర్పంచ్ కృష్ణ గౌడ్, నాయకులు సుధీర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## భద్రాచలంలో స్థానిక సమస్యల పరిష్కారానికి బీజేపీ ఉద్యమం.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 04,** స్థానిక ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ సమావేశం మంగళవారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంజా ధర్మ నివాసంలో మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి మండల ఇన్‌చార్జ్ తాటిపాముల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సమావేశంలో భద్రాచలం పట్టణంలో నెలకొన్న రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం ఉద్యమాత్మకంగా పోరాటం చేయాలని నాయకులు నిర్ణయించారు.

అనంతరం బీజేపీ నాయకులు అశోక్‌నగర్ కాలనీతో పాటు బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మెడిలైఫ్ ఆసుపత్రి పరిసర ప్రాంతాలను సందర్శించి దెబ్బతిన్న రహదారులు, డ్రైనేజీ, సైడ్ కాలువల పరిస్థితిని పరిశీలించారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో తక్షణమే రోడ్లు, డ్రైనేజీ, సైడ్ కాలువల నిర్మాణ పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కుంజా సంతోష్, ములిశెట్టి రామ్మోహన్‌రావు, ఆవుల సుబ్బారావు, గోడ సత్యనారాయణ, పి.సి. కేశవ్, ముత్యాల చంద్రశేఖర్, సీహెచ్. వెంకన్న, దేవరపల్లి వెంకటేశ్వర్లు, షేర్ శ్రీనివాస్, గుమ్మాల వెంకటేశ్వర్లు, అన్నం సాయి లక్ష్మణ్, ములిశెట్టి నిఖిల్, జంపాల ప్రభాకర్, గంగులకుర్తి రామాచారి, అన్నం హరీష్, కెల్లా అప్పారావు, బి.ఎస్. నారాయణ, కే. రామలింగేశ్వరరావు, గార్లపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు శ్రేష్ఠమైనవి -- తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం



**ఆగష్టు 4 సికే న్యూస్ మండల (పతినిధి : దుర్గం మురళి** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం బూర్గంపు లో ఆగస్టు 1 నుంచి 8 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రెండు అంగన్వాడి కేంద్రాలు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాయి

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రామలక్ష్మి, యంపిపి పాఠశాల హెచ్ఎం అరుణ, జమున, అంగన్వాడి టీచర్లు బంగారి సమ్మక్క, కంగాల స్వరూప, వార్డు సభ్యుడు కంగాల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారం అని, పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ఎంతో అవసరమని తెలిపారు. మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అవి శిశువు ఎదుగుదల, రోగనిరోధక శక్తి పెంపు, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని వివరించారు.

గర్భిణీలు, బాలింతలు తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకుని ప్రతి చిన్నారికి తల్లిపాలు అందేలా అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# వనపర్తి--పెబ్బేరు ప్రధాన రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలి....

- ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి...
- రోడ్డుపై బీఆర్ఎస్ నాయకుల ధర్నా...
- పోలీసుల జోక్యంతో కనిపించని బీఆర్ఎస్ నాయకులు



**పెబ్బేరు ఆగస్టు04 (సి కే న్యూస్)**వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని వనపర్తి--పెబ్బేరు ప్రధాన రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని, రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,రోడ్డు విస్తరణ, బాధితులకు పునరావాసం వంటి అంశాలపై ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా, కమిషనర్లు మారుతున్నా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ధర్నా ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే పోలీసులు అక్కడికి చేరుకుని, ఎలాంటి అనుమతి లేకుండా రోడ్డుపై నిరసన చేపట్టడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం చట్టవిరుద్ధమని, ఇటువంటి నిరసనలకు ముందుగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ వెంకటేష్ గౌడ్ సూచించారు.అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి,మాజీ కౌన్సిలర్ ఎల్లారెడ్డి,9వ వార్డు కౌన్సిలర్ మన్యంతో పాటు మరికొందరు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరసనలో పాల్గొన్న నాయకులు మున్సిపల్ కమిషనర్ సంఘటనా స్థలానికి వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేసినప్పటికీ, అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని పేర్కొన్నారు.ధర్నా ప్రారంభంలో పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు కనిపించినప్పటికీ, పోలీసులు రావడంతో చాలామంది అక్కడి నుంచి వెళ్లిపోవడం స్థానికుల మధ్య చర్చనీయాంశమైంది. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నప్పుడు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేసి, ఇళ్లు కోల్పోయిన బాధితులకు తగిన పునరావాసం కల్పించాలని వారు కోరారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం..

- మధిర ప్రాజెక్టు మడుపల్లిలో ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు...
- సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి



**సి కె న్యూస్ ప్రతినిధి మధిర -:** మధిర ప్రాజెక్టు సెక్టార్ 2 మడుపల్లి అంగన్వాడి సెంటర్లో సెక్టార్ సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ కృష్ణ శ్రీ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శిశువుకు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తల్లిపాలు తప్పక బిడ్డకు పట్టించాలని తెలియజేశారు. డబ్బా పాలు పట్టించటం వలన శిశువు ఎదుగుదలతో పాటు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. అనంతరం.. వార్డ్ కౌన్సిలర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ నవజాతి శిశువులకు తల్లిపాలు శ్రేష్టమన్నారు. తల్లి బిడ్డల శ్రేయస్సుకు తల్లిపాలు వినియోగం ఎంతో అవసరమని వివరించారు. అనంతరం డాక్టర్ పృధ్వి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు.మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమన్నారు. డబ్బా పాలు వద్దు - తల్లి పాలు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు.అనంతరం పిల్లలకు అన్నప్రాసన, మరియు గర్భిణీలకు, శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్స్ లక్ష్మీ తులసి, సునీత,డాక్టర్ సుష్మ, వెంకటేశ్వరరావు, వెంకటలక్ష్మి,సితారా అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి, రాధామాణిక్యం, శివకుమారి, మేరీ కుమారి, ఆయాలు విజయ, మరియు బాలింతలు, గర్భిణీలు, తల్లిదండ్రుల పిల్లలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిదాన నిర్మాణం కు 50,000 ఆర్థిక సాయం,

- చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ



**ఆగస్ట్ 04 (సీ కే న్యూస్) చేగుంట** :వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలోని వెలసిన అయ్యప్ప స్వామి సన్నిధాన నిర్మాణం కోసం చేగుంట మండల ఉప సర్పంచ్ ల పోరం అధ్యక్షులు, చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ 50 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో
గుడి పూజారి బసవన్న, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ గౌడ్, కమిటీ సభ్యులు సుదర్శన్, సత్తయ్య, లచ్చయ్య, రాములు, సంగమ్మ తదితరులు ఉన్నారు

# ఇక ప్రభుత్వ కార్యాలయాలకు 'టీ-ఫైబర్' ఇంటర్నెట్ మాత్రమే...

- సెప్టెంబర్ ఒకటి తర్వాత ప్రైవేట్ ఆపరేటర్లకు బిల్లులు చెల్లించొద్దు
- ఇంటింటికి ఇంటర్నెట్ అందించే ప్రక్రియను మరింత వేగవంతం చేయండి
- టీ - ఫైబర్' సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు




**సి కె న్యూస్ ప్రతినిది:**రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ ఒకటి నుంచి కేవలం 'టీ-ఫైబర్' ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. ఆ గడువు దాటిన తర్వాత ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటర్నెట్ సేవల నిమిత్తం ప్రైవేట్ ఆపరేటర్లకు బిల్లులు చెల్లించొద్దని స్పష్టం చేశారు. మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో 'టీ -- ఫైబర్'పై అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... టీ-ఫైబర్ నెట్‌వర్క్ వినియోగం ద్వారా ఏటా ప్రభుత్వానికి సుమారు రూ.300 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు ఆదా అయ్యే అవకాశముందని వెల్లడించారు. అంతేకాకుండా... ఇంట్రానెట్ బేసిస్‌లో సెక్యూర్డ్ ఇంటర్నెట్ యాక్సెస్ కల్పించడం ద్వారా రాష్ట్ర డేటా సెంటర్‌కు అనుసంధానం ఏర్పడి, పూర్తి స్థాయి డేటా సెక్యూరిటీ చేకూరుతుందన్నారు. గత ఆరు నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 4,487 ప్రభుత్వ కార్యాలయాలకు 'టీ -- ఫైబర్' ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఫలితంగా... ప్రభుత్వ ఖజానాకు ఇప్పటికే సుమారు రూ.13 కోట్లు ఆదా అయ్యిందన్నారు. మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఈ సేవలను విస్తరించేందుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో తలెత్తే లోపాలను ఎప్పటికప్పుడు సరిచేస్తూనే... రాబోయే రోజుల్లోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ వైడ్ ఏరియా నెట్‌వర్క్(టీ -- స్వాన్)ను నెల రోజుల్లోపు పూర్తిస్థాయిలో టీ-ఫైబర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భారత్ ఫ్యూచర్ సిటీ'కి పూర్తిస్థాయిలో ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని 'టీ-ఫైబర్'కు సూచించారు. అలాగే... ఇంటింటికి ఇంటర్నెట్ అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని, దీనికోసం ప్రిన్సిపుల్ మానిటైజేషన్ పార్టనర్‌ను ఎంపిక చేసేందుకు టెండర్లు పిలవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎస్ సంజయ్ జాజు, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, టీ-ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన హైమాక్స్ లైట్లని ప్రారంభోత్సవం చేసిన కొత్తూర్ మాజీ ఎంపీపీ

- మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి
- మక్తగూడ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దగుట్ట తాండలో ఐమాక్స్ లైట్స్ ప్రారంభించిన
- మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి
- మండలంలోని పలు గ్రామాలకు సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తా



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 4**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని మక్తగూడ గ్రామంలో నూతన ఐమాక్స్ లైట్లని ప్రారంభోత్సవం చేసిన మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలలో వీధి దీపాలు ఉపయోగించడం వలన అత్యంత కాంతివంతమైందని ఎంపీపీ అన్నారు రాత్రి సమయంలో గ్రామాలలో స్పష్టమైన దృశ్యతను అందించి ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు ప్రధాన వీధులలో ప్రధాన కూడలిలో మరియు మార్కెట్ యార్డ్ లలో ఆకర్షణీయముగా ఉంచుతాయని గ్రామాలలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామానికి ఒక క్రాంతివంతముగా కనిపిస్తుందని
అన్నారు,యువకులకు,చిన్నారులకు,ప్రజలు,వాహనదారులకు సురక్షిత ప్రయాణమే లక్ష్యమని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దగుట్ట తాండలో ఉప సర్పంచ్ రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలు,వాహనదారులు రాత్రి సమయాల్లో సురక్షితంగా రాకపోకలు సాగించాలని ఉద్దేశంతోనే ఈ ఐమాక్స్ లైటింగ్ ను ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.కొత్తూరు మండలంలోని పలు గ్రామాలకు సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బోకుల శ్రీరాములు,చిట్టెడి నరసింహారెడ్డి,మీనాక్షి దశరత్ నాయక్,మాజీ సర్పంచులు రాందాస్ నాయక్,కట్న రాజు,రవి నాయక్, సీనియర్ నాయకులు గోపాల్ నాయక్, రాజు గౌడ్,వార్డు సభ్యులు బోకుల రాజు,చందర్ నాయక్,రాందాస్ నాయక్,కాట్నా శ్రీను, శివలింగం,కృష్ణ,గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

## సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ బాధితులకు అండగా ఎంపీ డీకే అరుణ



- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎంపీ డీకే అరుణ.
- కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయిన ఎంపీ డీకే అరుణ.
- ఎంపీ డీకే అరుణ చొరవతో కేంద్ర ప్రభుత్వ దృష్టికి సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ సమస్య.
- సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ తరలింపు అంశం పై కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ తో సుదీర్ఘ చర్చలు, అనంతరం వినతిపత్రం అందజేసిన ఎంపీ డికే అరుణ.

**షాద్నగర్ నియోజకవర్గం సీకే న్యూస్ ప్రతినిధి ఆగస్టు 4**
మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, కొత్తూరు మండలం, సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+నవీజ) ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌ను ఇతర ప్రాంతానికి తరలించాలని కేంద్ర పర్యావరణ,అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ను ఎంపీ డీకే అరుణ కోరారు.
జీవో నెం. 641 ద్వారా భూమి బదిలీ
ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం. 641 (02-07-2026) ద్వారా సిద్ధాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్లు 252, 278, 361లలో గల 86.00 ఎకరాల భూమిని జీహెచ్ఎంసీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. ఈ స్థలంలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి 'హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (ఎఱమీావీ)' కు అనుమతులు మంజూరు చేశారని వివరించారు. అయితే, గతంలో ఇదే భూమిని లిఇకో-టౌన్ లిప్రాజెక్ట్ కోసం ప్రతిపాదించారని కేంద్ర మంత్రికి ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు.
- జీవో 111 నిబంధనల ఉల్లంఘన మరియు పర్యావరణ ముప్పు
ఈ ప్రతిపాదిత వ్యర్థాల ప్లాంట్ ఉన్న ప్రాంతం చుట్టుపక్కల దాదాపు 50 గ్రామాలు జీవో ఎంఎస్ నెం. 111 (1996) పరిధిలోకి వస్తాయని. ఈ జీవో ప్రకారం హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి కాలుష్య కారక పరిశ్రమలు లేదా తదితర యాక్టివిటీస్ చేపట్టకూడదని ఉన్న నిబంధనలు వివరించారు. ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ లేదా వ్యర్థాల ప్లాంట్ ప్రారంభిస్తే, భూగర్భ జలాలు కలుషితమై ప్రజల తాగునీరు, ఆరోగ్యం మరియు జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారని కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ దృష్టికి తీసుకువెళ్ళారు.
ఈ ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసనలు చేపడుతున్నారని. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్లాంట్ ఏర్పాటుపై సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ (2016) మరియు ఈఐఏ (జుXూ) నోటిఫికేషన్ (2006) నిబంధనల ప్రకారం పునఃసమీక్ష జరపాలని డీకే అరుణ కోరారు. అలాగే, స్థానిక ప్రజల అభిప్రాయాలను మరియు అభ్యంతరాలను స్వయంగా వినడానికి సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (జ్రూజదీ) తో ఒక ప్రత్యేక తనిఖీ కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.
స్థానిక రైతులు, ప్రజల ఇబ్బందులను,ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**సి కే న్యూస్ పాలకుర్తి** : పెద్దవంగర మండలం కొరిపెల్లి గ్రామ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రంగు మురళి తల్లి రంగు వినోద ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దివంగత రంగు వినోద చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రంగు మురళి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీతో పాటు తాము ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## సిపిఎం పార్టీ. కార్యకర్త కనుగంటి నరసింహారావు ను పరామర్శించిన భారత జనతా పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం
నాగిలిగొండ గ్రామం సిపిఐ పార్టీ సీనియర్ కార్యకర్త కనగంటి నరసింహారావు ( వయస్సు 82) గత పది రోజులుగా ఖమ్మంలో మేధా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని పరామర్శించిన ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సీనియర్ నాయకులు మందన సుబ్బారావు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నల్లకుంట వెంకటేశ్వర్లు
చింతకాని మండలం అధ్యక్షులుకొండా గోపి ప్రధాన కార్యదర్శి గోదాం మంగయ్య ఇమ్మడి సత్యనారాయణ దీజీవీ అధ్యక్షులు సత్తెనపల్లి గోపి చిత్రా నరేష్ పామర్తి శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది

# చివరి ప్రయాణానికీ చావు భయమే



- తింసాన్ పల్లిలో దళితుల దుర్భర జీవనం
- వరద వాగు దాటితేనే శ్మశానానికి చేరే పరిస్థితి
- మృతదేహాన్ని భుజాన మోసుకుంటూ ప్రాణాలకు తెగించిన కుటుంబ సభ్యులు
- ఏటా పునరావృతమవుతున్న విషాద గాథ
- పల్లెచెల్మ వాగుపై వంతెన కోసం గ్రామస్తుల వేడుకోలు
- సుమారు 200 ఎకరాల భూముల రైతుల రాకపోకలకు కూడా తీవ్ర ఇబ్బందులు
- మానవతా దృక్పథంతో స్పందించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, ఆగస్టు 04:** మనిషి పుట్టుక ఎంత సహజమో... మరణం కూడా అంతే సహజం. అయితే, మరణించిన వ్యక్తికి చివరి వీడ్కోలు పలికే హక్కు కూడా ప్రాణాలకు తెగించి సాధించాల్సిన పరిస్థితి ఉంటే...అది అభివృద్ధి చెందిన సమాజానికి మచ్చే. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం తింసాన్ పల్లి గ్రామంలో దళిత కుటుంబాలు ఎదుర్కొంటున్న దుస్థితి అలాంటిదే. స్వాతంత్ర్యం వచ్చి ఏండ్లు గడిచినా, నేటికీ ఒక వంతెన లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించడమే ప్రాణాంతకంగా మారింది.

**చివరి ప్రయాణం... ప్రాణాలతో పోరాటం**

పెద్దేముల్ మండల తింసాన్ పల్లి గ్రామానికి చెందిన జి. బాలమ్మ సోమవారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆమెకు సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించేందుకు శ్మశానానికి బయలుదేరారు. కానీ ప్రకృతి మరో పరీక్ష పెట్టింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో పల్లెచెల్మ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. శ్మశానానికి వెళ్లే ఏకైక దారి అదే కావడంతో, కన్నీరుమున్నీరవుతూ మృతదేహాన్ని భుజాలపై మోసుకుని వరద నీటిలో అడుగులు వేయాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు వరద నీరు...మరోవైపు బురదమయం అయినా చివరి కర్తవ్యాన్ని నిర్వర్తించాలనే తపనతో కుటుంబ సభ్యులు వాగును దాటారు.

**ప్రతి వర్షాకాలం ఇదే దుస్థితి**

ఇది ఒక్కరోజు సమస్య కాదని గ్రామ దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది వర్షాకాలం రాగానే ఇదే పరిస్థితి పునరావృతమవుతోందని చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీటితో పల్లెచెల్మ వాగు 8 నుంచి 10 అడుగుల లోతులో ఉధృతంగా ప్రవహిస్తుండటంతో శ్మశానానికి వెళ్లడం అసాధ్యంగా మారుతోంది. అంత్యక్రియలు నిర్వహించాల్సిన సమయంలోనే కుటుంబ సభ్యులు ప్రాణభయంతో గడపాల్సి వస్తోందని వాపోతున్నారు.

**అంత్యక్రియలు కాదు... కన్నీటి యాత్ర**

ఇప్పటికే ఆత్మీయుడిని కోల్పోయిన కుటుంబం దుఃఖంలో ఉండగా, చివరి వీడ్కోలు చెప్పేందుకు కూడా వరదలో నడవాల్సి రావడం గ్రామస్థులను కలచివేస్తోంది. మృతదేహాన్ని భుజాన వేసుకుని వాగును దాటుతున్న దృశ్యాలు అక్కడి వారి జీవిత వాస్తవాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నాయి. కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల మృతుడికి గౌరవప్రదమైన అంత్యక్రియలు కూడా నిర్వహించలేని పరిస్థితి ఏర్పడటం బాధాకరం.

**రైతుల జీవనోపాధిపైనా తీవ్ర ప్రభావం**

ఈ సమస్య దళిత కుటుంబాలకే పరిమితం కాలేదు. వాగు అవతల ఉన్న సుమారు 200 ఎకరాల వ్యవసాయ భూములకు వెళ్లే రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తరలించడం, పంట కోత అనంతరం ధాన్యాన్ని తీసుకురావడం వంటి పనులు వర్షాకాలంలో పూర్తిగా అస్తవ్యస్తమవుతున్నాయి. దీంతో రైతులకు ఆర్థికంగా కూడా భారీ నష్టం వాటిల్లుతోంది.

**ఏళ్లుగా వినతులు... ఫలితం మాత్రం శూన్యం**

ఈ సమస్యపై పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు తింసాన్ పల్లి గ్రామస్తులు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించలేదని గ్రామస్థులు చెబుతున్నారు. ప్రతి ఏడాది ఇదే కష్టాలను ఎదుర్కొంటున్నా, సంబంధిత శాఖలు స్పందించకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ఒక వంతెన... వందల కుటుంబాలకు భరోసా**

పల్లెచెల్మ వాగుపై శాశ్వత వంతెన నిర్మిస్తే దళితుల అంత్యక్రియల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడమే కాకుండా, రైతుల రాకపోకలు కూడా సులభమవుతాయని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, జిల్లా అధికారులు మానవీయ దృక్పథంతో స్పందించి వెంటనే పల్లెచెల్మ వాగు పై నూతన వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. "బతికున్నప్పుడు బతుకు కోసం పోరాడాల్సి వస్తోంది... చనిపోయిన తర్వాత కూడా చివరి ప్రయాణానికి ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తోంది. ఇకనైనా తింసాన్ పల్లి ప్రజల కన్నీళ్లకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చెక్ పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది."

# చెక్కుల పంపిణీ సభలో ఎమ్మెల్యే అసంతృప్తి

- గ్రామ శాఖ అధ్యక్షులకు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు నిర్వహించవద్దు - ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 04 2026:** ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 32 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, 73 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

అయితే కార్యక్రమం కొనసాగుతున్న సమయంలో పార్టీ వ్యవహారాలపై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల స్థాయిలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు తప్పనిసరిగా సమాచారం అందించాలని సూచించారు. అందరినీ భాగస్వామ్యం చేయకుండా కార్యక్రమాలు నిర్వహించడం సరికాదని అన్నారు.

సమాచారం ఇవ్వలేకపోతే మండలంలో కార్యక్రమం పెట్టొద్దు... నన్ను కూడా పిలవొద్దు అంటూ నిర్వాహకులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు, ఆర్ఐ శ్రీనివాస్‌రావు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, జిల్లా కమిటీ కార్యదర్శి సామేల్, ఏ-బ్లాక్ అధ్యక్షుడు వేముల కృష్ణప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బోత్ సి కే న్యూస్** మండల కేంద్రంలో ఆషాఢమాస బోనాల పండుగ సందర్భం..మన వాసవి ప్రైమరీ స్కూల్ లో బోనాల ఉత్సవాలను పండుగ విశిష్టత ను పాఠశాల విద్యార్థులు వేషధారణలో పండుగ ను ఎలా జరుపుకునే విధంగా ఏర్పాటు చేశారు ప్రధానోపాధ్యాయుడు దాసరి గంగయ్య వివరిస్తు ప్రతి సంవత్సరం ఈ పండుగ రొజును ప్రత్యేకంగా ఈ ఆషాఢమాసంలో అమ్మ లగన్న అమ్మ అందరిని ఆదరించి మన గ్రామ ప్రజలను మన పిల్లలను. చల్లగా చూడమని కోరికలు తీర్చే ఆతల్లి దీవెనలు కావాలని కొత్త కుండలో బోనాలు చేసి అమ్మ వారికి నైవేద్యం సమర్పిస్తారు అని వివరించటం జరిగింది ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పేరెంట్స్ పాల్గొన్నారు..



# వర్షాలతో కూలే దశలో పూరిగుడిసెలు.. పట్టించుకోని పంచాయతీ పాలకవర్గం చిన్న ఘనపూర్ ఎస్సీ కాలనీలో మూడు కుటుంబాల ఆవేదన





**సి.కే న్యూస్ । కొల్చారం । ఆగస్టు 4**

మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల కారణంగా పలువురు నిరుపేదల పూరిగుడిసెలు కూలిపోయే ప్రమాదంలో ఉన్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మూడో వార్డులోని మూడు కుటుంబాల పూరిగుడిసెల్లోకి వర్షపు నీరు చేరడంతో ఎప్పుడు కూలిపోతాయోనన్న భయంతో వారు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.

గ్రామపంచాయతీ పాలకవర్గం దృష్టికి పలుమార్లు సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపించారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులను పదేపదే ఆదేశిస్తున్నప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. గుడిసెల్లోకి వర్షపు నీరు చేరడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో రాత్రింబవళ్లు నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని బాధిత కుటుంబాలు వాపోయాయి.

ఇప్పటికైనా జిల్లా, మండల అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకర స్థితిలో ఉన్న పూరిగుడిసెలను పరిశీలించి, బాధిత కుటుంబాలకు తాత్కాలిక నివాస సౌకర్యం కల్పించడంతో పాటు శాశ్వత గృహాలు మంజూరు చేసి సమస్యకు పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

# అప్పుల ఒత్తిడి... నేరానికి దారి

- వీధిలైట్ ఆఫ్ చేసి... పుస్తెలతాడు మాయం
- అప్పు తీర్చాలనే ఆశ బంధువుల ఇంట్లోనే చోరీ
- 48 గంటల్లోనే కేసు ఛేదించిన ఏన్కూర్ పోలీసులు



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 04 2026:** ఏన్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాంపురం తండాలో ఇటీవల జరిగిన వృద్ధురాలి మెడలోని బంగారు పుస్తెలతాడు చోరీ కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. నేరానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, చోరీకి గురైన బంగారు పుస్తెలతాడును పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు.

కల్లూరు సబ్ డివిజన్ ఏసీపీ వసుంధర యాదవ్, ఐపీఎస్ తెలిపిన వివరాల ప్రకారం, అరెస్ట్ అయిన నిందితులు భూక్య హర్షవర్ధన్ (శ్రీరాంపురం తండా, ఏన్కూర్ మండలం), బానోత్ కిషోర్ (కొత్త తండా, టేకులపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా)గా గుర్తించారు. వీరిద్దరూ హైదరాబాద్‌లోని జెప్టో సంస్థలో ఉద్యోగాలు చేస్తూ ఒకే చోట నివాసం ఉంటున్నారు.

దర్యాప్తులో హర్షవర్ధన్ స్నేహితుల వద్ద సుమారు రూ. లక్ష అప్పులు చేసినట్లు, వాటిని తీర్చలేక తీవ్ర ఒత్తిడికి గురయ్యాడని వెల్లడైంది. ఈ పరిస్థితుల్లో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తన దూరపు బంధువు కిషోర్‌తో కలిసి దొంగతనానికి ప్రణాళిక రచించాడు.


జూలై 31న ఇద్దరూ ఏన్కూర్ మండలం తిమ్మరపేటకు వచ్చి మద్యం సేవించిన అనంతరం, శ్రీరాంపురం తండాలోని తమ బంధువుల ఇంట్లో చోరీ చేయాలని నిర్ణయించారు. అర్ధరాత్రి ఇంటి సమీపంలోని వీధి విద్యుత్ దీపాన్ని ఆఫ్ చేసి, ఇంట్లోకి ప్రవేశించారు. బాత్రూమ్‌లో లభించిన బ్లేడ్‌తో నిద్రిస్తున్న వృద్ధురాలు సాంఖలి మెడలోని బంగారు పుస్తెలతాడును కోసి అపహరించి అక్కడి నుంచి పరారయ్యారు. వెంటనే అమ్మితే అనుమానం వస్తుందని భావించి బంగారాన్ని కొద్దిరోజులు తమ వద్దే దాచుకున్నారు.

కేసు నమోదు అనంతరం ఏన్కూర్ పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టి, నిందితుల కదలికలపై నిఘా ఉంచారు. మంగళవారం తూతిక్కలింగన్నపేట బ్రిడ్జి సెంటర్ వద్ద ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు పుస్తెలతాడును స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచారు.

ఈ సందర్భంగా ఏసీపీ వసుంధర యాదవ్ మాట్లాడుతూ, అప్పుల ఒత్తిడితో యువత నేరాల వైపు వెళ్లడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఎంతటి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా చట్టవిరుద్ధమైన మార్గాలను ఎంచుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమ ఇళ్ల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట ఎప్పుడూ?

- యూనిఫామ్‌లు, పుస్తకాల పేరుతో తల్లిదండ్రులపై అదనపు భారం
- విద్యాశాఖ మౌనం.. జిల్లా అధికారులు స్పందించాలని డిమాండ్




**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 04 2026:** ఏన్కూరు మండలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వ్యవహారం తల్లిదండ్రులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఏడాది ఫీజులను భారీగా పెంచుతూ, మధ్యతరగతి, పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ముఖ్యంగా ఇటీవల కార్యకలాపాలు ప్రారంభించిన ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, పాఠశాల యాజమాన్యం సూచించిన నిర్దిష్ట దుకాణాల్లోనే యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో సంబంధిత వ్యాపారులతో కమిషన్ ఒప్పందాలు ఉన్నాయనే అనుమానాలు కూడా స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.

రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్య హక్కుగా ఉండాల్సిన సమయంలో, ప్రైవేట్ విద్య వ్యాపారంగా మారిపోయిందని పలువురు మండిపడుతున్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు నియంత్రణ నిబంధనలు అమలవుతున్నాయా లేదా అనే విషయంపై స్థానిక విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నిర్మాణం, యూనిఫామ్‌లు, పుస్తకాల బలవంతపు కొనుగోళ్లపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.

# తల్లి--బిడ్డల క్షేమమే ఐసీడీఎస్ లక్ష్యం. రైల్వే కాలనీసర్పంచ్ లేతాకుల నాగేంద్ర

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణే ఐసీడీఎస్ ప్రధాన లక్ష్యము అని రైల్వే కాలనీగ్రామ సర్పంచ్ లేత ఆకుల నాగేంద్ర అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తప్పనిసరిగా పట్టించాలని, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని పేర్కొన్నారు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా చింతకాని మండలంలోని రైల్వే కాలనీ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ లేత ఆకుల నాగేంద్ర గారిఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ. తల్లిపాలు తాగిన పిల్లల్లో రోగనిరోధక శక్తి అధికంగా ఉండటంతో పాటు శారీరక, మానసిక వికాసం మెరుగ్గా ఉంటుందని తెలిపారు. గర్భిణీలు గర్భం దాల్చినప్పటి నుంచే పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పోషకాహార లోపం వల్ల రక్తహీనతతో పాటు ప్రసవ సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ర్యాలీలు, గృహ సందర్శనలు, సమావేశాల ద్వారా తల్లులు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బండి నరేష్ గారు, గ్రామ సెక్రటరీ ఉపేందర్ గారు అంగన్వాడీ టీచర్ వసంత గారు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## విలేకరికి ప్రాణహాని..? రిపోర్టర్‌పై రెక్కీ కలకలం...

- అక్రమాలపై కథనాలు ప్రచురించిన జర్నలిస్టును లక్ష్యంగా చేసుకున్నారనే ఆరోపణలు...
- పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి భద్రత కల్పించాలని డిమాండ్...




**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 04,** అక్రమ ఇసుక రవాణా, గిరిజన భూముల కబ్జాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ అంశాలపై వరుసగా వార్తా కథనాలు ప్రచురిస్తున్న ఓ స్థానిక విలేకరికి ప్రాణహాని ఉందనే ఆరోపణలు లక్ష్మీదేవిపల్లి మండలంలో కలకలం రేపుతున్నాయి. మాజీ వైస్ ఎంపీపీ కుమారులు తనపై నిఘా పెట్టించి రెక్కీ నిర్వహిస్తున్నారని బాధిత విలేకరి ఆరోపించారు. ఈ వ్యవహారం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారగా, జర్నలిస్టు వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

బాధిత విలేకరి తెలిపిన వివరాల ప్రకారం, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన భూముల ఆక్రమణలు, అక్రమ ఇసుక రవాణా, భూ దందాలకు సంబంధించిన అంశాలను వెలుగులోకి తీసుకొస్తూ వరుస కథనాలు ప్రచురిస్తున్న నేపథ్యంలో కొందరు తన కదలికలపై నిఘా పెట్టారని, తనపై రెక్కీ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందిందని పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు.

**నిజాలు రాసినందుకే లక్ష్యమా..?**

అక్రమ ఇసుక రవాణా, భూ ఆక్రమణలపై కథనాలు ప్రచురించడాన్ని జీర్ణించుకోలేక కొందరు తనను లక్ష్యంగా చేసుకున్నారని బాధిత విలేకరి ఆరోపించారు. మధ్యవర్తుల ద్వారా ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు జరిగినప్పటికీ నిజాలను వెలుగులోకి తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు. తన రాకపోకలు, విధుల నిర్వహణ సమయాలపై ఆరా తీస్తున్నారని, దీనిపై పోలీసులు స్పందించి విచారణ చేపట్టాలని కోరారు.

స్థానికంగా తీవ్ర చర్చ

విలేకరిపై రెక్కీ ఆరోపణలు వెలుగులోకి రావడంతో లక్ష్మీదేవిపల్లి మండలంలో విస్తృత చర్చ జరుగుతోంది. గతంలో ప్రజా సమస్యలను ప్రశ్నించిన వ్యక్తులపై దాడులు జరిగాయని స్థానికులు గుర్తు చేస్తున్నారు. అక్రమాలపై ప్రశ్నించే వారిపై ఒత్తిడి, బెదిరింపులు ఉన్నాయనే ప్రచారం నేపథ్యంలో ఈ ఆరోపణలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**భద్రత కల్పించాలని డిమాండ్**

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న పాత్రికేయుల భద్రతపై ప్రభుత్వం, పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి. బాధిత విలేకరి చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు వెలికితీయాలని, అవసరమైన భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## పాతర్లపాడు--రైల్వే కాలనీ మధ్య ఫ్లైఓవర్‌కు గ్రీన్ సిగ్నల్

రైల్వే బడ్జెట్‌తో నిర్మాణం.. 10 రోజుల్లో పనులు ప్రారంభం: అధికారులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని రైల్వే కాలనీ: పాతర్లపాడు--రైల్వే కాలనీ మధ్య ఉన్న రైల్వే ట్రాక్‌పై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ మేరకు మంగళవారం రైల్వే కాలనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లేతాకుల నాగేంద్ర అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో నిర్ణయం తీసుకున్నారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ) మాట్లాడుతూ, పాతర్లపాడు--రైల్వే కాలనీ మధ్య ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదన చేసినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనకు రైల్వే అధికారులు, గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు చెప్పారు.

ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయితే చుట్టుపక్కల నాలుగు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం కూడా తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైల్వే ఉన్నతాధికారులు మాట్లాడుతూ, బ్రిడ్జి నిర్మాణ పనులను మరో పది రోజుల్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే పాతర్లపాడు వద్ద రైల్వే ట్రాక్‌ను పరిశీలించి, నిర్మాణానికి అవసరమైన భూసేకరణ అంశాలపై ప్రాథమిక పరిశీలన పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తిగా రైల్వే బడ్జెట్‌తోనే చేపడుతున్నందున పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండి నరేష్, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర, వార్డు సభ్యులు, రైల్వే అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బోనకల్ ఎంఎజేపీ గురుకుల విద్యార్థుల సత్తా

రాష్ట్రస్థాయి పోటీలకు ఐదుగురు క్రీడాకారుల ఎంపిక



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బోనకల్ ఎంఎజేపీ గురుకుల కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 7న హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారు.

పోటీలలో 400 మీటర్ల పరుగుపందెంలో మణిశంకర్ ప్రథమ స్థానం, కార్తీక్ ద్వితీయ స్థానం సాధించారు. హైజంప్ విభాగంలో రాజేష్ ద్వితీయ స్థానం, డిస్కస్ త్రోలో మనోజ్ ప్రథమ స్థానం, జావెలిన్ త్రోలో రోహిత్ ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్‌సీఓ రాంబాబు, ఖమ్మం జిల్లా డీసీఓ, కళాశాల ప్రిన్సిపాల్ సుష్మా, శారీరక విద్యా ఉపాధ్యాయులు వెంకట్రావు, వెంకటేష్ అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## ఈవీఎం గోడౌన్ భద్రతను నిరంతరం పర్యవేక్షించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.

**కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 04,** కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నెలా క్రమం తప్పకుండా గోడౌన్లను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత కీలకమైన అంశమని, అందుకు అనుగుణంగా అన్ని భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థ, విద్యుత్ బ్యాకప్, భద్రతా పర్యవేక్షణ ఏర్పాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గోడౌన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ప్రమాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకుండా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

గోడౌన్ వద్ద విధులు నిర్వహించే భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ గోడౌన్‌లోకి అనుమతించరాదని ఆదేశించారు.

గోడౌన్ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ ఏవైనా లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం ఈవీఎం గోడౌన్ తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు.

ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## షూటర్ ఇషా సింగ్‌కు స్పోర్ట్స్ అథారిటీ సన్మానం



**సి కె న్యూస్ ప్రతినిది** హాంగ్‌జౌ, చైనాలో జరిగిన ఐ ఎస్ ఎస్ ఎఫ్ వరల్డ్ కప్ పిస్టల్ షూటింగ్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించి భారత దేశానికి గర్వకారణంగా నిలిచిన ప్రముఖ షూటర్ ఈషా సింగ్ ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సోని బాలాదేవి సన్మానించారు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియం స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఈషా సింగ్‌కు డాక్టర్ సోని బాలాదేవి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె సాధించిన ఈ విజయం దేశ కీర్తిని అంతర్జాతీయ వేదికపై మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లిందని పేర్కొన్నారు.

పిస్టల్ షూటింగ్ విభాగంలో వరుసగా రెండు ప్రపంచకప్ స్వర్ణ పతకాలను గెలుచుకున్న తొలి షూటర్‌గా ఇషా సింగ్ చరిత్ర సృష్టించడం ఎంతో గర్వకారణమని ఆమె కొనియాడారు.

.భవిష్యత్తులోనూ ఇలాంటి మరెన్నో విజయాలు సాధించి భారతదేశానికి, తెలంగాణకు మరిన్ని అంతర్జాతీయ కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, ఇషా సింగ్‌కు డాక్టర్ ఎ. సోని బాలాదేవి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మంద సత్యానందానికి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు



**సి కే న్యూస్** :ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం గోవిందపురం (ఎ) గ్రామానికి చెందిన విజన్ ఆంధ్ర పత్రిక విలేఖరి మంద సత్యానందం సోమవారం రాత్రి బోనకల్ రైల్వే బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించారు. సత్యానందం పార్థివ దేహాన్ని మంగళవారం గోవిందపురం లోని వారి స్వగృహం వద్ద ప్రజల సందర్శనార్థం ఉంచారు.

మంద సత్యానందం పార్థివ దేహాన్ని పలువురు ప్రముఖులు దర్శించి పూలమాలతో నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

తొలుత సత్యానందం పార్థివ దేహం పై గోవిందాపురం మాజీ సర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయణ ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు.

సిపిఎం ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు పెద్ద బీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు సత్యానందం పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు.

మంద సత్యానందం పార్టీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో వివిధ పార్టీల నాయకులు ఉన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మధిర డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, తెల్లాకుల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు దొండపాటి సత్యనారాయణ, గుగులోతు నరేష్, పసుపులేటి నరేష్ , కారంగుల చంద్రయ్య, కొమ్మినేని నాగేశ్వరరావు, కెవిపిఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ , కెవిపిఎస్ బోనకల్ మండల నాయకులు కొమ్ము శ్రీనివాసరావు,కర్లకుంట నరేష్, ఉప్పర శ్రీను, ఏసుపోగు బాబు, గోవిందాపురం సిపిఎం నాయకులు మాదినేని వీరభద్రం, మాదినేని రామచంద్రరావు, కళ్యాణపు బుచ్చయ్య, కళ్యాణపు శ్రీనివాసరావు, వల్లంకొండ సురేష్ , ఖమ్మం జిల్లా యుటిఎఫ్ నాయకులు వల్లం కొండ రాంబాబు,బోనకల్ మండలంలోని పత్రిక విలేకరులందరూ, గోవిందపురం గ్రామంలోని ప్రజలందరూ పార్టీలకతీతంగా మంద సత్యానందం పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు.

## మూగబోయిన కలం.....

- రోడ్డు ప్రమాదంలో విజన్ ఆంధ్ర విలేఖరి సత్యానందం మృతి
- కడసారి కన్నీటితో మిత్రునికి వీడ్కోలు పలికిన జర్నలిస్టులు



**సి కే న్యూస్** :ఆ కలం ఆగిపోయింది...సుమారు పది సంవత్సరాల సుదీర్ఘ పాత్రికేయ ప్రస్థానం ముగిసి పోయింది..మండలానికి చెందిన ప్రముఖ పాత్రికేయుడు,గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన మందా సత్యనందం(36) విజన్ ఆంధ్ర' విలేకరిగా విధులు నిర్వహిస్తు సోమవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో కన్నుమూశారు.మండల కేంద్రంలోని రావినూతల వైపు ఆర్ఓబి బ్రిడ్జి ముందు భాగంలో జరిగిన బైక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి విధితమే,సత్యనందం మృతితో పాత్రికేయులతో పాటు,రాజకీయ నాయకులు,అభిమానుల్లో విషాదం నింపింది.నిన్నటి వరకూ సన్నిహితులతో సరదాగా మాట్లాడిన ఆయన ఆకస్మిక మరణాన్ని పాత్రికేయులు నమ్మలేకున్నారు.మంగళవారం మధ్యాహ్నం ప్రముఖులు,జర్నలిస్టులు అశృనయనాల మధ్య అంత్య క్రియలు జరిగాయి,సత్యానందం మృతదేహానికి జర్నలిస్టులు కన్నీటి వీడ్కోలు పలికారు, సత్యానందం కు తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి కన్నీటి పర్యంతమయ్యారు.తమ మిత్రుడు మా నుంచి దూరం ఐనా,తమ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు,సత్యానందం మృతదేహానికి నివాళులర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ తేనె వెంకటేశ్వర్లు,యార్లగడ్డ శ్రీనివాసరావు,రేగళ్ల శ్రీనివాసరావు,భుక్యా శ్రీనివాసరావు,యార్లగడ్డ శ్రీనివాసరావు,షేక్ బడే సాహెబ్,షేక్ పెంటు సాహెబ్,యంగల గౌతం,షేక్ మదర్ సాహెబ్,షేక్ బాజీ షరీఫ్,నాగటి రాజశేఖర్,తగరం రమేష్,మంద అశోక్ , స్నేహితులు ఉన్నారు.

## మాజీ మంత్రి పువ్వాడ పై అనుచిత వ్యాఖ్యల చేస్తే సహించేది లేదు

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ యూత్ నాయకులు**



**సి కె న్యూస్ ప్రతినిది** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దూషిస్తే ఎవర్ని సహించేది లేదని ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. మాజీ మంత్రి పువ్వాడపై అనుచిత పదజాలంతో విమర్శించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బోడేపూడి రాజాపై ఖనాపురం హవేలి పోలీసులకు బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం నగర కార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. స్థాయి మరిచి వ్యాఖ్యలు సబబు కాదని ఏమి మాట్లాడాలో తెలియక పెద్ద నాయకులను విమర్శిస్తే హీరో అయిపోతామని భ్రమలో మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసి సమాజంలో జీరో కావడం తప్పితే ఎలాంటి ప్రయోజనం ఉండదని, బోడేపూడి రాజా వంచి వ్యక్తుల వలన ఆ కాంగ్రెస్ పార్టీకి నష్టం తప్పితే ప్రయోజనం ఏమీ ఉండదనే విషయాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్ వలరాజు బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మోరంపూడి సాయి కృష్ణ,విజేత, హుస్సేన్, సన్నే, మునాఫ్, చోటు పాల్గొన్నారు.